# కాంగ్రెస్ వస్తే అభివృద్ధి శూన్యమే

## వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్


చంద్రాయన్‌పల్లిలో బీఆర్‌ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ


దుర్గంచెర్వు గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

మోమిన్‌పేట, నవంబర్ 21: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపిస్తే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు అభివృద్ధి శూన్యం అవుతుందని వికారాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మండల పరిధిలోని దుర్గంచెర్వు, మొరంగపల్లి, చంద్రాయన్‌పల్లి, కాస్లాబాద్, బూరుగుపల్లి, రాళ్లగుడుపల్లి,లచ్చునాయక్ తండాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సరైన కరెంట్ లేక రైతులు నానా కష్టాలు పడ్డారన్నారు. నేడు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారన్నారు.కాంగ్రెస్ మాటలు నమ్మి మోస పోవద్దన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఏర్పాటు ఆనంతరం కేవలం తొమ్మిది సంవత్స రాల్లో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ పరుగులు తీసిందన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే కేవలం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. రైతుల పక్షాన నిలబడి మంచి సౌలత్‌లు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ అన్నారు.అధికార దాహంతో అబద్దపు మాటలు చెప్పే కాంగ్రెస్‌ను నమ్మొద్దని కంటి ముందు కనిపిస్తున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి కారుగుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలో జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు రూ. 900 కోట్లు నిధులను తీసుకొచ్చినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, స్థానికతను చూసి మరోసారి దీవించి బీఆర్‌స్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలి కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు నర్సింహారెడ్డి, ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్,మండలాధ్యక్షుడు వెంకట్, పీఏసీ ఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హరిశంకర్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


రాళ్లగుడుపల్లిలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వింటున్న ప్రజలు

# కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

## తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు, నవంబర్ 21: తాండూరు ప్రజలు కాంగ్రెస్ వాళ్ల మాయ మాటలను నమ్మి మోసపోవద్దని తాండూరు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, భార్య ఆర్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళారుల రాజ్యం మళ్లీ వస్తుందన్నారు. దళితబంధు, రైతుబంధు వంటి పథకాలు ఆగిపోతాయన్నారు. కరెంట్ కష్టాలతో పాటు భూములకు భద్రత ఉండదన్నారు. ఎక్కడనుంచో తాండూరుకు వస్తే కాంగ్రెస్‌కు ఓటు వేస్తారా? కాంగ్రెస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజల గురించి నిత్యం ఆలోచించే సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుని అభివృద్ధికి బాటలు వేయాలని, ప్రజల కోసం నిత్యం పరితపించే తమను గెలిపించాలని కోరారు.

తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్‌ఎస్ పాలనలో తాండూరు నియోజకవర్గంలో రూ.1672.49 కోట్లతో అభివృద్ధి, రూ.1648.12 కోట్లతో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. తాండూరు పక్కనే ఉన్న కాంగ్రెస్ పాలిత కర్ణాటక రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. మహిళల కష్టాలు తీర్చడం కోసం మిషన్ భగీరథద్వార ఇంటింటికీ తాగు నీరు, అర్హులైన పేదలకు ఆసరా పింఛన్లు ఇస్తున్నామన్నారు. పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు కార్పోరేట్ స్థాయిలో వైద్యసేవలు, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించుటకు గురుకులాలు, మోడల్ స్కూల్‌తో పాటు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభు త్వం మళ్లీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.16 వేల రైతు బంధు, సౌభాగ్యలక్ష్మి పేరుతో పేద మహిళలకు రూ.3000, రూ.400లకే వంటగ్యాస్, ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల బీమా సౌకర్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా వైద్య చికిత్సలకు రూ.15 లక్షలు, రేషన్‌పై సన్నబియ్యం, అర్హులైన వారికి రూ.5016 ఆసరా పెన్షన్లు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, స్వశక్తి మహిళా గ్రూపులకు భవనాలతో పాటు పలు నూతన పథకాలను ప్రవేశ పెడతామని తెలిపారు.


ఇంటింటి ప్రచారంలో ఆర్తిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న

# ముమ్మరంగా బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం


మర్పల్లిలో సబితా ఆనంద్ ప్రచారం


పెద్దేముల్ : గాజీపూర్‌లో జడ్పీటీసీ ప్రమోదిని ప్రచారం


వికారాబాద్ మున్సిపల్ పరిధిలో..

వికారాబాద్, నవంబర్ 21: వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే నాయకుడికే ఓటువేయాలని బీఆర్‌ఎస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సి లర్లు పుష్పలతారెడ్డి, పావని, అనంత్‌రెడ్డి, కృష్ణలు తెలి పారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని కొత్తగడి, రామయ్యగూడ, కొంపల్లి, ఆలంపల్లి ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు కొంపల్లి లక్ష్మణ్‌గౌడ్, మనోహర్ రెడ్డి, రవి, బుచ్చయ్య, బాలయ్య, ప్రభు, నర్సింహులు, కార్యకర్తలు ఉన్నారు.

**మర్పల్లి:** కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే ఆనంద్‌ను గెలిపించాలని ఆయన సతీమణి సబిత కోరారు. మంగళవారం మండల పరిధిలోని కొత్లాపూర్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కళావతీ ప్రకాశ్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు చాంద్‌పాషా, ప్రకాశ్, బీఆర్ ఎస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు

**ధారూరు:** మండల పరిధిలోని దోర్నాల్, ధారూరు, ధారూరు స్టేషన్, రుద్రారం, దోర్నాల్ తండా, గ్రామాల్లో మండల పార్టీ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వికారాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ ను భారీ మెజారిటీతో గెలుపించుకుందాం మని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజూనాయక్, ప్రధాన కార్యదర్శులు కావలి అంజయ్య, రాజుగుప్తా, వైస్ ఎంపీపీ విజయ్ కుమార్, రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రవీందర్ నాయక్, హఫీజ్, రాములు, బీంసేన్‌రావు, పరమేశ్, యాదయ్య, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, రవి, వెంకటయ్య, బాబ్యానాయక్, వెంకటయ్య, రాజు, దేవేందర్, రాంచందర్, రాములు, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ :** తాండూరును అభివృద్ధి చేసే నాయకుడు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికే ప్రతి ఒక్కరూ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన మాతృమూర్తి, వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదిని అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దేముల్, గాజీపూర్, నాగుల పల్లి, జనగాం గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచా రం చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా కన్వీనర్ శకుంతల, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డీవై నర్సింహులు,సీనియర్ నా యకులు నరేష్ రెడ్డి,కిషన్‌రావు,మెహరాజ్ పటేల్, రంగ య్య, సత్తార్ ఖాన్, డీవై ప్రసాద్, బంగ్ల రఘు, గాజీపూర్ సర్పంచ్ వీరప్ప,గాజుల గౌస్,మహిపాల్ రెడ్డి,రాష్ట్ర ఎంపీ టీసీల ఫోరం ఉపాధ్యక్షుడు వెంకటేశ్ చారి, యువ నాయ కుడు శ్రీకాంత్ రెడ్డి,ముకుంద్‌రెడ్డి, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు

**తాండూరు రూరల్:** తాండూరు మండలంలోని సిరిగిరిపేట, కోటబాసుపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేశారు. సిరిగిరిపేటలో బీఆర్‌ఎస్ నాయకులు శేఖర్, అమ్రేస్, వెంకటేశంతోపాటు పలువురు నాయకులు ప్రచారం చేశారు. అదే విధంగా కోటబాసుపల్లి గ్రామంలో పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మొగు లప్పతో పాటు నాయకులు ప్రచారం చేశారు.

**బషీరాబాద్:** మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం ఎంపీటీసీ వడ్డే శ్రీనివాస్, దామర్‌చేడ్ సర్పంచ్ నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్ సింగ్‌తన్వార్ ఆధ్వర్యంలో నమూనా ఈవీఎంలను పట్టుకుని ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రోహిత్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు.

**పెద్దేముల్:** ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మైనారిటీ సీనియర్ నాయకుడు మెహరాజ్ పటేల్ విజ్ఞప్తి చేశారు మంగళవారం మండల కేంద్రంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మాణిక్యం, అజీమ్,రంగయ్య,శ్రీనివాస్ గౌడ్, నయిం, రమేశ్ గౌడ్, శేఖర్, బంగ్ల రఘు, వెంకట్, మహేశ్ గౌడ్, ఫక్రు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌కు ముదిరాజ్‌ల మద్దతు


బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

పెద్దేముల్,నవంబర్ 21 : ముదిరాజ్ బిడ్డలను కడుపులో పెట్టుకొని చూసుకున్న ఏకైక పార్టీ బీఆర్‌ఎస్, ఏకైక సీఎం కేసీఆర్ అని ఆ పార్టీ మండల అధ్య క్షుడు కోహీర్ శ్రీనివాస్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డివై నర్సింహులు అన్నారు. మండల కేంద్రానికి చెందిన పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు తాండూరు బీఆర్‌ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డివై నర్సింహులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అనంతయ్య, ఉపాధ్యక్షుడు పసుల యాదయ్య, నాయకులు పరియాద రవికాంత్, డీవై ప్రసాద్,చందర్ నాయక్, చందర్ ముదిరాజ్, సంఘ నాయకులు శివయ్య, బిచ్చప్ప, యాదయ్య, కృష్ణ, వెంకటయ్య, నర్సింహులు, శివప్ప, వెంకట్, గేల్ (నర్సిం హ), రాములు, మహేందర్, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.